RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 | సంచిక : 130 | రంగారెడ్డి | ఎడిటర్ : గంజి వెంకటేశ్ | మంగళవారం , ఏప్రిల్ 29 , 2025 | పేజీలు : 8 | వెల: 3 రూ

Volume: 03 | Issue :130 | Rangareddy | Editor: Ganji Venkatesh | Tuesday, April 29, 2025 | Pages:8 | Price: 3/-

## పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్ ,ఏప్రిల్28(పద్మక్రాంతి):



హైదరాబాద్ కావూరి హిల్స్ లో చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీలో చిత్రకారుడు నవీన్ రెడ్డి గీసిన చిత్రాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మే 4వ తేదీ వరకు ఈ చిత్ర ప్రదర్శన సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కృష్ణతత్తంపై నవీన్ రెడ్డి వేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూఎస్ కాన్సుల్ జనరల్ జెనిఫర్, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

- నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
- దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
- ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్



3 లో

## పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

- కాశ్మీర్ అసెంబ్లీలో సిఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు
- మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ



3 లో

## సిఎస్‌గా రామకృష్ణారావు నియామకం

- సిఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్
- హెచ్‌ఆర్‌డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి

హైదరాబాద్,ఏప్రిల్28(పద్మక్రాంతి):



తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస-్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ- జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు- ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ

మిగతా 3 లో

## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

3



## రేవంత్‌కు కెసిఆర్ అండదండలు

- ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం
- బిజెఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు

3 లో

### నేను సిఎం అయిన రెండోరోజే

# గుండెపగిలిన కెసిఆర్

- అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
- బిఆర్‌ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి
- జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు

హైదరాబాద్,ఏప్రిల్28(పద్మక్రాంతి):



తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం

3 లో



## అధికారం పోయినా అహంకారం తగ్గలేదు

- కెసిఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి

గజ్వేల్,ఏప్రిల్28(పద్మక్రాంతి):

అధికారం కోల్పోయినా కెసిఆర్‌కు ఇంకా అహంకారం తగ్గలేదని, కడుపు నిండా విషం నింపుకొని..మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిప్పులు చెరిగారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, శాకారం టిజిఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయనతోపాటు- మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన దేవత సోనియా గాంధీకి సాష్టాంగ ప్రణామం చేసిన కెసిఆర్.. కాలం తిరగబడి ప్రజలు బుద్ధి చెప్పడంతో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో నియంతలా వ్యవహరించిన కెసిఆర్ సొంత పార్టీ ఎంఎల్‌ఎలను కూడా కలిసేందుకు ఒప్పుకోలేదని వ్యాఖ్యానించారు. రైతులు ఆత్మగౌరవంతో బ్రతికేందుకే తాము భూ భారతి చట్టం తీసుకువచ్చామని, తమ అక్రమాలు బయటపడతాయనే బిఆర్‌ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. తాము రైతులకురూ.2 లక్షల రుణమాఫీ చేసినందుకా, మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నందుకా, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నందుకా, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నందుకా, మీ ఏడుపులు, పెడబొబ్బలు అంటూ కెసిఆర్ ను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మనూ చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, ఎంఎల్‌ఎ నాయిని రాజేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షుడు తుకుంట నర్సారెడ్డి, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, నాయకుడు భూమ్ రెడ్డి ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్, వంటిమామిడి, కొండపాక మార్కెట్ కమిటీ- ఛైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డిఓ చంద్రకళ, తహసిల్దార్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా

- తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు
- అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించినకెసిఆర్
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్,కెమటిరెడ్డి



నల్గొండ,ఏప్రిల్28(పద్మక్రాంతి):

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారం లోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు- దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్దం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా

మిగతా 3 లో



## ఐటి గురించి మాట్లాడితే ఆశ్చర్య పోయారు

- ఇప్పుడు క్వాంటమ్ కంప్యూర్స్ రాబోతున్నాయి
- విల్ కాలేజీ క్యాంపస్‌లో చంద్రబాబు ప్రసంగం

అమరావతి,ఏప్రిల్28(పద్మక్రాంతి):

తాను ఐటి గురించి మాట్లాడితే అంతా ఆశ్చర్య పోయారని, ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

మిగతా 3 లో

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

## పన్నుల విధానంతో ధరల స్వారీ !

దేశంలో ఆహార ధరల పెరుగుదల అంతకంతకూ ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల వంటనూనెల ధరలు మరింత ప్రియంగా మారాయి. ఆహారధాన్యాలు ఇబ్బడిముబ్బడిగా పండుతున్నా ప్రజలకు మాత్రం చౌకగా దక్కడం లేదు. పేదవారి పట్ల పార్టీలు వేరైనా పాలకులంతా మొసలి కన్నీరు కారుస్తోంది. కాకమ్మ కబుర్లు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాయి. అధికారం కోసం నానాగా గడ్డీ కరుస్తున్నాయి. దేశంలో అన్ని వస్తువుల,సేవల ధరలూ పెరిగిపోతూ వుంటే, దాని ప్రభావాన్ని తట్టుకుని భరించే స్థితిలో సామాన్య ప్రజలు లేరు. ప్రభుత్వాలు తాము పెంచుతున్న ధరలు కావచ్చు..జిఎస్టీ కావచ్చు..గ్యాస్ కావచ్చు సామాన్యులకు భారం పడదన్న ధోరణిలో ఉన్నారు. నిజానికి ఏ వస్తువు అయినా ధరలు వెచ్చించి సామా న్యులు కొనాల్సిందే. ఏకీకృత పన్ను విధానం పేరుతో తీసుకుని వచ్చిన జిఎస్టీ ఇప్పుడు సామాన్యులకు గుదిబండగా మారింది. పాన్, ఆధార్ లింక్ కూడా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారనుంది. దీనికితోడు కనీసం వేయి రూపాయల ఛార్జీ వడ్డిస్తున్నారు. దీనికితోడు తాజాగా యూపిఐ చెల్లింపులపై ట్యాక్స్ విధించే ఆలోచన దుర్మార్గం కాక మరోటి కాదు. అప్పుడెప్పుడో జుట్టు పన్ను కూడా విధించారు. ఇప్పనుడు అదే తరహాలో పన్నులేని పని, వస్తువు, సేవలు లేకుండా పోయాయి. పన్నుల రూపంల ప్రజలు ఇల్లు గుల్ల చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఇప్పుడు ధరలు సవారీ చేస్తున్నాయి. బంగారం, వెండి ధరలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి. ఇవి ప్రభుత్వ అజమాయిషీ లేని జాబితాలో చేరాయి. వారి ఆదాయాలు పెరగకుండా ధరల పెరుగుదలను భరించే స్థితిలో ప్రజలు ఉన్నారా లేరా..అన్నది కూడా పాలకులు ఆలోచన చేయడం లేదు. శ్రామిక వర్గ ఆదాయాలు పెరిగే ధరలకు అనుగుణంగా పెరగగకుంటే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. శ్రామిక ప్రజల ఆదాయాలు పెరగవని తెలుసు. పెరగడం లేదని కూడా తెలుసు. భారమంతా శ్రామిక వర్గమే అంతిమంగా భరించాల్సి వస్తుందని కూడా పాలకులు తెలుసు. తెలిసి కూడా పెట్రో,గ్యాస్, జిఎస్టీ ధరల పెరుగుదలకు అడ్డూఅదుపు లేకుండా చేస్తున్నారు. ఇక సామాన్యుల ఇంటికలను ఛిద్రం చేసేసారు. సామాన్యులు సొంతంగా ఇల్లు కల్లుకునే పరిస్థితి లేదు. మరోపక్క అంతర్జాతీయ చమురు ధరలు పెరిగిన ప్రతిసారీ, దేశీయంగా పెట్రో ధరలను పెంచి తీరాలన్న సూత్రం ఏదీ లేదు. కానీ అలా పెంచడం వల్ల ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. పెట్రోల్ అన్నది ఇప్పుడు కేంద్రానికి ఆదాయవనరుగా మారింది. పెట్రో ధరల పెంపు అనేది ప్రభుత్వం అనుసరించే ద్రవ్య వ్యూహం బట్టి ఉంటుంది. ఈ ద్రవ్య వ్యూహాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్చుకునే వీలున్నా అందుకు కేంద్రం సిద్దంగా లేదు. పెట్రో ధరలను తమకు ఇష్టం లేకున్నా పెంచవలసి వస్తోందని వాపోవడం దొంగనాటకం కాక మరోటికాదు. పెట్రో ఉత్పత్తుల ధరలో దాదాపు సగం భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులకే పోతుంది. ఈ పన్నులకి, అంతర్జాతీయ చమురు ధరలకి సంబంధం లేదు. అయినా ఆ పన్నులను పెంచుకుంటూ దోచుకుంటున్నారు. రాజకీయ నాయకుల జీతభత్యాలపై మాట్లాడడం లేదు. అనవసర ఖర్చులపై మాట్లాడడం లేదు. తన వంతు అదనంగా ప్రజల మీద కేంద్రంలోని మోడీ ప్రబుత్వం భారాన్ని మోపుతూనే పోతోంది. రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కొంత వరకూ అర్థం చేసుకోవచ్చు. వాటి పరిధిలో పరిమితమైన ఆదాయ వనరులే ఉన్నాయి. ముఖ్యంగా జి.ఎస్.టి విధానం వచ్చాక రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలు బాగా తగ్గిపోయాయి. పెట్రో ఉత్పత్తులు జిఎస్టి పరిధి లోకి రావు. అందుకే ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు పెట్రో ఉత్పత్తుల మీద పన్నులు వసూలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యక్ష పన్నులు విధించే అధికారం లేనందువలన వాటికి వేరే దారి లేదు. కాని కేంద్ర ప్రభుత్వం వేరు. వేర్వేరు మార్గాల్లో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కాని కావాలనే అది ఆ మార్గాలను ఉపయోగించడంలేదు. సంపన్నులమీద ప్రత్యక్ష పన్నులు విధించవచ్చు. ఆ సంపన్నుల పట్ల పక్షపాత వైఖరితో ప్రభుత్వం ఉంది కాబట్టి ఆ ప్రత్యామ్నాయాన్ని అది ఆలోచించడం లేదు. సంపన్న వర్గాలే పెట్రో ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగిస్తాయి గనుక పెట్రో ఉత్పత్తుల మీద ధరలు పెరిగితే వారిమీదే భారం ఎక్కువగా పడుతుందని ఎవరైనా భావిస్తే అది చాలా పొరపాటు. పెట్రో ఉత్పత్తులలో సామాన్య ప్రజలు నేరుగానే వినియోగిస్తారు. ఇందుకు ఉదాహరణ వంట గ్యాస్. ఇక పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే రవాణా చార్జీలు అనివార్యంగా పెరుగుతుంటాయి. దానితోబాటు వినిమయ వస్తువుల ధరలన్నీ పెరుగు తాయి. వాటిలో ఆహార ధాన్యాలతో సహా చాలా వస్తువులను ప్రజలే ఎక్కువగా వినియోగిస్తారు. ఇక సంపన్నులు పెట్రో ఉత్పత్తులను వినియోగించి ఉత్పత్తి చేసే వివిధ రకాల సరుకుల రేట్లను పెంచి అమ్ముతారు. ఆ విధంగా కూడా అంతిమంగా వినియోగదారుల పైనే భారం అంతా పడుతుంది. పెట్రో ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలని సామాన్య ప్రజలు మాత్రమే కోరుకుంటారు. ఎందుకంటే వారే నేరుగా బాధ్యలు కనుక. వినిమయం తగ్గితే మార్కెట్‌లో మాంద్యం మరింత పెరుగుతుంది. అది మరింత ఎక్కువ గా నిరుద్యోగానికి దారి తీస్తుంది. ఆ విధంగా ఒక వైపు ద్రవ్యోల్బణం, మరోవైపు మాంద్యం ఆర్థికంగా దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల పంపిణీని నియంత్రించి రేషనింగ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా కొంత కంట్రోల్ చేయవచ్చు. నిజాయితీ ఉంటే ప్రత్యామ్నాయ ద్రవ్య విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. అదికూడా ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలి. అప్పుడే ప్రజలపై భారం పడదు. నిజానికి ప్రజల నుంచి డబ్బులు గుంజడమెలా అన్నది కేంద్రం చేస్తున్న ఆలోచన.. జిఎస్టీతో ప్రజలు అల్లాడుతున్నా..పన్నులు కట్టలేక చస్తున్నా..పెట్రోల్ ధరలతో దాడులు చేస్తున్నా.. పట్టించు కోని ప్రధాని మోడీ రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని గతంలో చేసిన సూచనలు ప్రజలంతా గమనిస్తున్నారు. మోడీ వచ్చాక వివిధ రూపాల్లో జిఎస్టీ వసూళ్లు లక్షల కోట్లలో పెంచుకుంటున్నారు. కానీ ప్రజలపై పడుతున్న భారాలపై మాట్లాడడం లేదు. నిజానికి మోడీ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఏ అంశం పైనా చర్చించడం లేదు. ప్రజలను విస్మరించి చేస్తున్న పాలన కారణంగా ప్రజలు నానా యాతన పడుతున్నారు. ప్రజలు ఈ అంశాలపై చర్చించాలి. పాలకుల నిజ స్వరూపాన్ని నిగ్గదీయాలి. అప్పుడే పాలకులు దారికొస్తారు.

# పెట్రోల్‌పై ఎక్సైజ్, వ్యాట్ ధరలు

- వాటిని తగ్గిస్తే కొంతమేరకుమేలు
- అప్పుడే సామాన్యులకు ఊరట




న్యూఢిల్లీ,ఏప్రిల్28(పద్మక్రాంతి):

దేశంలో పెరుగుతున్న దరల కారణంగా పెట్రో ధరలను కంట్రోల్ చేస్తే..ఇతరత్రా రవణా ఛార్జీలు తగ్గుతాయి. ఆ మేరకు సరుకులపైనా ధరలు తగ్గుతాయి. ఈ తరహా ఆలోచన చేయడం లేదు. గత ఐదారేళ్లుగా పెట్రో ధరలపై ప్రధాని అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. నిజానికి చమురు కంపెనీలు గనుక ఈ విధంగా ధరలను పెంచిన్నటైతే, అది అక్కడితో ఆగిపోదు. మొత్తం ఆర్థిక వ్యవస్థలో అనేక వస్తువుల ధరలు దాని ఫలితంగా పెరుగుతాయి. కాంగ్రెస్ హయాంలో పెట్రో ధరలపై విరుచుకు పడ్డ మోడీ ఇప్పుడా విషయం మరచిపోయినట్లు ఉన్నారు. ధరల పెరుగుదాల, జిఎస్టీపైనా గుజరాత్ సిఎంగా విమర్శలు గుప్పించిన విషయం ప్రజలు ఇంకా మరచి పోలేదు. నిజానికి కేంద్రంపెట్రోల్‌పై ముందుగా ఎక్సైజ్ డ్యూటీ తగ్గించివుంటే బాగుండేది. ఆ తర్వాత వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలకు చెప్పివుంటే మోడీ నిజాయితీగా ఉన్నాడని అనుకునే వారం. మోడీ అధికారంలోకి వచ్చాక లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.18 కిపైగా పెంచారని కాంగ్రెస్ నేతలు పదేపదే చెబుతూనే వచ్చారు. యూపీఏ హయాంలో లీటర్ పెట్రోల్‌పై రూ.9.84 ఎక్సైజ్ డ్యూటీ ఉండగా.. మోడీ దాన్ని రూ.27.90కు, లీటర్ డీజిల్‌పై రూ.3.56గా ఉన్న సుంకాన్ని రూ.21.80కు పెంచారు. వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలను కోరే ముందు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి చిత్తశుద్ది చాటుకుంటే బాగుండేది. ఇదిలా ఉంటే సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూపంలో లక్షల కోట్లు ఆదాయం వస్తున్న విషయాన్ని ప్రధాని ప్రజలకు చెప్పడం లేదు. ఎక్సైజ్ సుంకం ద్వారా కేంద్రానికి రూ.26 లక్షల కోట్ల ఆదాయం వచ్చిన విషయాన్ని ప్రధాని ఎక్కడా ప్రస్తావించడంలేదు. జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రాల వాటాను సకాలంలో చెల్లించడం లేదు. కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని..ఆ తర్వాత రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలి. అప్పుడే పెట్రో ధరలు తగ్గి రవాణా ఛార్జీలు తగ్గుతాయి. దీంతో సరకు రావాణా భారం కూడా తగ్గుతుంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని, అక్కడి ప్రభుత్వాలు విలువ ఆధారిత పన్ను వ్యాట్ తగ్గించకపోవడమే ఇందుకు కారణమని బిజెపి నేతలు నీతులు వల్లిస్తున్నారు. ఓ రకంగా పెట్రో ధరలపై రాష్ట్రాలను అప్రతిష్టపాలు చేయాలన్న ఆలోచన తప్ప నిర్మాణాత్మక ఆలోచన మాత్రం చేయడం లేదు. సామాన్య ప్రజలకు ఊరట కలిగించడానికి, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ,వ్యాట్ తగ్గించాల్సిందే. అప్పుడు ప్రభుత్వం కూడా తన వ్యయాన్ని ఆ మేరకు పెంచవలసి వుంటుంది. ఆ విధంగా అదనపు వ్యయం చేయాలంటే అందుకోసం ప్రభుత్వం తన ఆదాయాన్నీ పెంచుకోవాలి, అందుకు ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల మీద తనకు వచ్చే పన్ను ఆదాయాన్ని పెంచు కోవాలి. ప్రభుత్వం మాదిరిగానే పెట్రో ఉత్పత్తులను వినియోగించే ప్రతీ సంస్థా ఆర్‌టిసి, ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలువంటివి కూడా తమ సేవల రేట్లు పెంచవలసి వుంటుంది. ఇదంతా కలిసి ద్రవ్యోల్బణాన్ని పెంచుతాయి. ఇంతటితోనే ఇది ఆగదని, రాబోయే రోజుల్లో ఇదే విధమైన వడ్డింపులు మరిన్ని రానున్నా యని నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అటు కంపెనీలూ చమురు పెరుగుదల భారాన్ని భరించడానికి సిద్ధంగా లేవు. ఇటు ప్రభుత్వమూ పెరిగే ధరల ద్వారా తనకు లభించే అదనపు ఆదాయాన్ని వదులు కోడానికి సిద్ధంగా లేదు. భారమంతా వినియోగదారులపైనే పడేయడం ద్వారాచేతులు దులుపుకోవాలన్న ధోరణిలో పాలకులు ఉన్నారు.

# ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కెసిఆర్

- తెలంగాణకు ఏం చేశారో చెప్పలేని స్థితి
- బిఆర్ఎస్ మరితం పతనం ఖాయమన్న బండి



హైదరాబాద్,ఏప్రిల్28(పద్మక్రాంతి):

బిఆర్ఎస్ వజ్రోత్సవ సభవల్ల దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మళ్లీ అధికారం÷-లోకి వస్తామని, గెలుస్తామని ప్రకటించడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం తప్ప మరోటి లేదన్నారు. కేవలం మభ్య పెట్టే యత్నాల్లో కెసిఆర్ ఉన్నారని విమర్శించారు. బిఆర్ఎస్ తన పాలనలో ఆ పార్టీ ఏం చేసిందో, ఏం చేయలేదో చెప్పుకోలేక పోయిందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలకే ఏమీ చేయలేని ముఖ్యమంత్రి దేశానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కాకపోతే.. అంతర్జాతీయ రాష్ట్ర సమితి పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తెరాస పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడానికి, భాజపాను విమర్శించడానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే వజ్రోత్సవ సభ నిర్వహించిందని సంజయ్ విమర్శించారు. 9ఏళ్ల పాలనలో తెరాస ఏం చేసిందో, భవిష్యత్తులో ఏం చేయబోతుందో చెప్పకుండా భాజపా లక్ష్యంగానే సమావేశాలు నడిచాయని అన్నారు. రాష్ట్రంలో తెరాస పతనం మరింత ప్రారంభమైందని అభిప్రాయపడ్డారు. ఆ తీర్మానాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. మోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థపై విమర్శలు చేసిన కేసీయార్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అప్పులపాలు చేసిందినిజం కాదా అని ప్రశ్నించారు. మోడీ విధానాల్ని ఇతర దేశాల అధినేతలు ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ, సహారా కుంభకోణాలు వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. భాజపా మతతత్వ పార్టీ అన్న కేసీఆర్ విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. దేశానికే ఎంఐఎం పార్టీ క్యాన్సర్ లాంటిదని, అలాంటి క్యాన్సర్ గొంతులో వేసుకున్నది కెసిర్ అని ఎదురుదాడికి దిగారు. ఎంఐఎం మతపార్టీ కాదా అని ప్రశ్నించారు. అవకాశమిస్తే కేసీఆర్ ముస్లింలకు 20శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేస్తారని విమర్శించారు. కాంగ్రెస్- తెరాస ఒకటేనన్న సంజయ్.. కాదని చెప్పినా జనం నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. భాజపాను ఒంటరిగా ఎదుర్కోలేక భాజపాయేతర పక్షాలు ఒక్కటవుతున్నాయని, ఎన్ని కూటములు ఏర్పడినా..తెలంగాణలో తదుపరి భాజపాదే అధికారమని స్పష్టం చేశారు. మహిళా గవర్నర్‌కు రాష్ట్రంలో కనీస గౌరవం దక్కడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఆయా గ్రామాలు అభివృద్ధి చెందాయని, అవార్డులు పొందాయని గుర్తు చేశారు. లక్షల కోట్ల అప్పులున్న తెలంగాణ ధనిక రాష్ట్రమా. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి లేదు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కేసీఆర్ కుటుంబం సంపాదించుకుందని బండి సంజయ్ విమర్శించారు.

## ఉద్రిక్తతల నివారణకు దౌత్యమే శరణ్యం

### సోదరుడు షహబాజ్‌కు నవాజ్ సూచన

ఇస్లామాబాద్,ఏప్రిల్28(పద్మక్రాంతి):



పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్, పాక్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. భారత్ ఎలాంటి తీవ్ర చర్యలు తీసుకుంటుందో అన్న భయాందోళనలు నెలకొన్నాయి. ప్రపంచదేశాలు సైతం పాక్‌ను దుమ్మెత్తి పోస్తున్నాయి. ఈ క్రమంలో ఈ పరిస్థితులను దౌత్య మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. రెండు అణ్వాయుధ దేశాల మధ్య శాంతిని పునరుద్ధరించేందుకు అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను వినియోగించుకోవాలని తన సోదరుడు, ప్రస్తుత ప్రధాని షెహబాజ్‌కు సూచించినట్లు వార్తలు వచ్చాయి. నవాజ్ నివాసంలో వీరి మధ్య సమావేశం జరిగింది పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు- పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతోపాటు- మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది. ఈ దాడి తర్వాత పాక్ నేతలు ప్రేలాపనలు చేస్తున్నారు. భారత్‌పై దాడి చేసేందుకే 130 అణుబాంబులు సిద్ధంగా ఉంచినట్లు- పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ బహిరంగ బెదిరింపులకు దిగారు. మతం, ఆచారాలు, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆకాంక్షల్లో హిందూ, ముస్లింలు వేర్వేరు. వీటి ఆధారంగానే రెండు దేశాలు ఉండాలనే భావన ఏర్పడింది. పాకిస్థాన్ ఏర్పాటుకు పూర్వీకులు ఎన్నో త్యాగాలు చేశారు. వాటిని ఎలా కాపాడుకోవాలో మనకు తెలుసని పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. పాక్ మాజీ విదేశాంగ మంత్రి, పాక్ పీపుల్స్ పార్టీ చీఫ్ భిలావల్ భుట్టో జర్దారీ నోరు పారేసుకుకున్న సంగతి తెలిసిందే. సింధూ నదిలో నీరు పారకపోతే.. రక్తం పారుతుందంటూ ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో నవాజ్ స్పందన వచ్చింది.

## అదృష్టం బజారు వస్తువు కాదు!

(ఆధ్యాత్మిక చింతన )



తిరుమల,ఏప్రిల్28(పద్మక్రాంతి):

ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్ళాలి. ముందుకు పయనించాలి. అభ్యుదయం వైపు సాగిపోవాలి. ప్రగతిశీలమైన ఆలోచనలు చేయాలి. ధీర చిత్తులై విజయపథాన పురోగమించాలి’ అని అధర్వవేదం మనకు దిశానిర్దేశర చేస్తోంది. దిగులుపడుతూ కూర్చుంటే లాభంలేదు. ఎవరిని వారు నిందించుకుని ఉపయోగం లేదు. అదృష్ట భాగ్యమనేది విపణిలో లభించే వస్తువు కాదు. మనకున్న వనరులతో, మన శక్తియుక్తుల్ని వినియోగించి దక్కించుకునేవారే జీవితంలో విజేతలవుతారు. ఏ జన్మలో ఏ పాపం చేశానో, ఇప్పుడిలా అనుభవిస్తున్నాను- అని భావిస్తూ నిష్క్రియాపర్వతని అవలంబిస్తే ఫలితం శూన్యం. ఏ పని చేపట్టినా, ముందుగా తార్కిక విశ్లేషణ అవసరం. గతం, వర్తమానం, భవిష్యత్తు అంశాల ప్రాతిపదికన జీవన వ్యవహారాల్ని తీర్చిదిద్దుకోవాలి. గతానుభవాలు నేపథ్యంగా వర్తమాన వ్యవహార శైలిని మలచుకోవాలి. అప్పుడు భవిష్యత్తు ఆశామయంగా, ఆనంద యుతంగా భాసిల్లుతుంది. ఈ క్రమానుగత ప్రణాళికనే ’విజయ దర్శనం’గా శ్రీరాముడితో వసిష్ఠుడు పేర్కొన్నాడు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# ఐటి గురించి మాట్లాడితే ఆశ్చర్య పోయారు



మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లో 14 నెలల్లోనే గతంలో హైటెక్ సిటీ పూర్తి చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ అంతా ఐటీదేనని అప్పట్లో తల్లిదండ్రులకు పిలుపునిచ్చామని చెప్పారు. స్టార్టప్ కంపెనీల కోసం వి-లాంచ్ పాడ్ 2025ని చంద్రబాబు ఆవిష్కరించారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 'ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉంటారు. అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారన్నారు. మే 2న ప్రధానమంత్రి మోదీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోంది. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశా.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నా. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేది. ఇప్పుడు కలెక్టర్ పోస్టు కంటే ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉంది. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్లు వస్తున్నాయి. మీరు ఉద్యగంలో సంతృప్తి చెందవద్దు.. కొత్త సంస్థలు స్థాపించండి. సిలికాన్ వ్యాలీలో కంపెనీల సీఈవోలంతా తెలుగోళ్లు, భారతీయులే. తీవ్రవాదం సమస్యలు భారత్‌ను ఏమీ చేయలేవు' అని చంద్రబాబు అన్నారు. వచ్చేనెల 2న ప్రధాని మోడీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని రాక కోసం పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తోంది ఏపీ ప్రభుత్వం .. లక్షలాదిగా రైతులు, ప్రజలు తరలి రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.. సెక్రటేరియట్ వెనుక స్థలంలో అతిపెద్ద సభ ఏర్పాటు చేస్తున్నారు.. ఆ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు..అమరావతి పునర్నిర్మాణానికి ప్రధాని మోడీని సీఎం స్వయంగా ఆహ్వానించారు.. సభకు ప్రధాని మోడీ, మధ్యాహ్నం 3:25కి వస్తారు.. 3:32కి వేదిక మీదకు వస్తారు.. 3:50కి 11 నిముషాల అమరావతి పనుల వీడియో ప్లే అవుతుంది.. 4:05 నుంచి 40 నిముషాలు ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తారు.. ఆ తరువాత ప్రధాని నరేంద్ర మోడీ బయల్దేరి వెళ్తారు? అయితే? మోడీ రాక సమయంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు ఉంటాయి.. అలాగే రైతులు చేరుకోవడానికి కావాల్సిన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని సీఎం ఆదేశించారు. ఇకపై ప్రధాని మోడీ పర్యటన పూర్తయ్యే వరకు ప్రతీరోజూ సీఎం సమీక్షలు నిర్వహించనున్నారు..ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులుంటారని, అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారని అన్నారు. తెలుగువాళ్ల జనాభా 5 శాతమే.. ఐఐటీల్లో సీట్లు మాత్రం 20 శాతం మనోళ్లవే అని వ్యాఖ్యానించారు.

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

మొదటి పేజీ తరువాయి

శ్రీనగర్,ఏప్రిల్28(పద్మక్రాంతి):

ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టెక్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది.

భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

# పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

మొదటి పేజీ తరువాయి

శ్రీనగర్,ఏప్రిల్28(పద్మక్రాంతి):

పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది.. కానీ వారికి భద్రత కల్పించలేకపోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని.. తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ.. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని.. సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు.

పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయిపహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టు-కొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హోదా అడిగాము.. భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటన్నారు.. మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం.. కానీ, మాకు ప్రజల మద్దతు అవసరం అని అబ్దుల్లా అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటకశాఖ మంత్రిగా వారి కాపాడలేకపోయానన్నారు.

ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో వారి మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది.

ప్రభుత్వ చర్యలకు ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ప్రశంసించారు. అలాగే ఉగ్రవాద దాడిని ఖండించారు. అఖిలపక్ష సమావేశాన్ని పిలిచినందుకు ముఖ్యమంత్రిని, ప్రత్యేక సమావేశాన్ని పిలిచినందుకు అసెంబ్లీ స్పీకర్ అబ్దుల్ రహీం రాథర్‌ను ప్రశంసించారు.

# రేవంత్‌కు కెసిఆర్ అండదండలు

హైదరాబాద్,ఏప్రిల్28(పద్మక్రాంతి):

రేవంత్‌కు కెసిఆర్ అండదండలు ఉన్నాయని, రేవంత్ ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. ఇద్దరి మధ్య అవగాహన ఉందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఉరితీసిన తప్పులేదని మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడినా.. రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారని స్పష్టం అవుతుందని.. రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.. 5 సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగాలని కేసీఆర్ అంటున్నారని.. అంటే ఆ రెండు పార్టీలు ఒకటేనని స్పష్టం అవుతుందన్నారు. వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత స్పందించారు. కేసీఆర్ సభ కొండంత రాగం తీసి దిక్కుమాలిన పాట పాడినట్టుగా ఉందని విమర్శించారు. తెలంగాణ విధ్వంసానికి కారణం కేసీఆర్ అన్నారు. సభకోసం రూ.150 కోట్లు ఖర్చు చేసి కనీసం లక్ష మందిని కూడా జమ చేయలేక పోయారని ఆరోపించారు. సభ అట్టర్ ఫ్లాప్ అయింది. తెలంగాణ కు కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చింది కేసీఆర్ నీకు తెలియదా? అన్ని తెలిసి 11 రూపాయలు కూడా ఇవ్వలేదని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. మీరు పాలివ్వలేదని తెలిసే మిమ్మల్ని ప్రజలు ఓడించారు. మావోయిస్టులను చర్చలకు పిలువలేదు కేసీఆర్... మీ ప్రభుత్వంలో ఎన్కౌంటర్ లు చేయలేదా? హింసను వీడనాడి జన జీవనంలోకి రావాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చెయ్యి.. అధికారం కోల్పోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు... తెలంగాణలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది అని పగటి కలలు కంటు-న్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు అసహ్యించుకుంటారు తప్ప మిమ్మల్ని అక్కున చేర్చుకోరు. బీర్ఎస్ మోడల్ అంటే దుర్మార్గం, కుటుంబ పాలన, విధ్వంసం, అరాచకం. కాళేశ్వరం గురించి కెసిఆర్ ఎందుకు మాట్లాడరు. అది ఎత్తిపోతల పథకం కాదు, తిప్పి పోతల పథకం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్

మొదటి పేజీ తరువాయి



ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ **ఉందనడం** అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు.

ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

# సిఎస్‌గా రామకృష్ణారావు నియామకం

మొదటి పేజీ తరువాయి

క్రమంలో రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం ఆయనను అభినందించారు. ఇదిలావుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సం(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) వైస్ ఛైర్‌పర్సన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత.. ఆమె ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

# లోకాయుక్త,ఉపలోకాయుక్తల ప్రమాణం



హైదరాబాద్,ఏప్రిల్28(పద్మక్రాంతి):

హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు.జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త , ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.

# తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా

మొదటి పేజీ తరువాయి



నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటు-ప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ.లక్ష కోట్లు- ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోందని ఉత్తమ్ అన్నారు.

మంగళవారం, ఏప్రిల్ 29, 2025

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## దేవాలయంలో భక్తులు అన్నదానం..



దేవరకద్ర, ఏప్రిల్ 28, పద్మ క్రాంతి

మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన పడమటి కౌసల్య కుమారుడు పడమటి భీమ్ రెడ్డి కార్తిక దంపతులు ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని దీనిని భక్తులు సద్వినియోగం చేసుకున్న బాధ్యత ఎంతైనా ఉన్నది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు నాగభూషణం ఆలయ సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పరిశీలన చేసిన అధికారులు..



దేవరకద్ర, ఏప్రిల్ 28, పద్మ క్రాంతి

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో సోమవారము అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసమై పరిశీలన చేశారు. లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి వారి యొక్క పేర్లను పరిశీలన చేస్తున్నారు. పరిశీలనకు వెళ్లిన వారిలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## నక్షలో లేని రోడ్డు నిర్మాణం పనులు నిలుపుదల చేయండి..




దేవరకద్ర, ఏప్రిల్ 28, పద్మ క్రాంతి

మండల పరిధిలోని పెద్ద రాజమూరు గ్రామంలో చక్రపాణి కి సంబంధించిన సర్వేనెంబర్ 102 భూమిలో నక్షలేని రోడ్డు నిర్మాణం పనులు వెంటనే నిలుపుదల చేయాలని చక్రపాణి సోమవారము ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావుకు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ భూమిలో తాము వ్యవసాయం సాగు చేస్తున్నామని సాగు చేస్తున్న భూమిలో పాటు కాలువ ఉన్నదని ఆ పాటు కాలువను చెడిపి రోడ్డు నిర్మాణం పనులు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సర్వే నెంబర్లులో ఎలాంటి రోడ్డు నిర్మించకుండా కోర్టు నుంచి తాము తెచ్చుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. పాటు కాలువను చెడిపితే భవిష్యత్తులో భారీ వర్షాలు కురిస్తే వరద నీటిలో రైతులు పంట పొలాలు పూర్తిగా మునిగిపోతాయని కట్ట తెగి గ్రామంలోకి నీరు వచ్చి ఇళ్లలోకి వరద నీరు చేరే అవకాశాలు ఉన్నాయని అందుకు వెంటనే అధికారులు స్పందించి నక్ష లేని వాటిలో రోడ్డు నిర్మాణం పనులు నిలుపుదల చేయాలని ఆయన కోరారు. రోడ్డు నిర్మాణం పనులు జరగకుండా తీసుకుంటామని అధికారులు ఆయనకు హామీ ఇచ్చారు.

## క్షయ వ్యాధి నివారణపై అవగాహన పెంచుకోవాలి.

### జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ మల్లికార్జున్.



పద్మక్రాంతి, ఏప్రిల్ 28, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:

మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శివకాంత్ ఆధ్వర్యంలో జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ మల్లికార్జున్ క్షయవ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలలో ఉన్న క్షయ వ్యాధిని గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ శిక్షణ ఆశ వర్కర్లకు, ఫీల్డ్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీవీ కోఆర్డినేటర్ గోపాల్, పల్లె దావఖాన డా. చెన్నమ్మ, డా. శ్రీనివాసులు, డా. అనుష, డా. శశాంక్, ప్రసాద్ సూపర్వైజర్ యాసీన్, సూపర్వైజర్ హెల్త్ అసిస్టెంట్స్ దేవయ్య, సంపత్ కుమార్, జంగయ్య, ఫార్మసిస్ట్ శివకుమార్ ఉన్నారు.

## మహిళా కార్మికుల సంక్షేమానికి పోరాడేది ఐఎన్టియుసి మాత్రమే

### - వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి



పద్మక్రాంతి, ఏప్రిల్28, (పెద్దపల్లి ప్రతినిధి)

ఆర్జీ -3ఏరియాలోని ఓసిపి టు లో ఐన్టియుసి పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, మహిళా పిట్ సెక్రెటరీలు తిలక్ ప్రియా, రంజాబి ల ఆధ్వర్యంలోమహిళా కార్మికులతో మీటింగ్ ఏర్పాటు చేసారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ త్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి విచ్చేసి మహిళా కార్మికులతో మైన్ లో ఉన్న సమస్యలు, పని ప్రదేశంలో వారి భద్రతకు సంబంధించినటువంటి విషయాలు తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు , యూనియన్ సెక్రటరీ జనరల్ , మినిమం వెజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో మహిళా కార్మికుల సంక్షేమం పెద్దపీట వేసేది ఐఎన్టిసి మాత్రమేనని, మహిళా కార్మికులు పని చేసుకోవడానికి అన్ని రకాలుగా వసతులు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని ఏదైనా సమస్య ఉంటే తక్షణమే మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే యజమాన్యంతో మాట్లాడి పరిష్కరించి అన్ని రకాలుగా అండగా నిలబడతామని తెలిపారు. సమావేశంలో మహిళ కార్మికులు చెప్పిన సమస్యలను యుద్ధ ప్రాతిపదికన యజమాన్యంతో మాట్లాడి తొందరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ మహిళా పిట్ సెక్రెటరీ తిలక్ ప్రియా రంజాబి, చందన, అనూష,రజిత,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎలిమినేడు గ్రామ కురుమ సంఘం నాయకులు

### కురుమ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి



పద్మక్రాంతి, ఏప్రిల్ 28(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన కురుమ సంఘం సభ్యులు సోమవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిశారు. కురుమ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రూ.10 లక్షల మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇందుకు పంచాయతీరాజ్ డిఇకి ఎస్టిమేషన్ వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు మహేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హైందవ భక్తి కళా సమ్మేళనం- పోస్టర్ విడుదల





దేవరకద్ర, ఏప్రిల్ 28, పద్మ క్రాంతి

అన్నమయ్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో మే నెల 7న హైదరాబాదులో నిర్వహించనున్న హైందవ భక్తి కళా సమ్మేళనం పోస్టర్లను సోమవారము మండల కేంద్రంలోని ఈశ్వరవీరప్పయ్య స్వామి దేవాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో దేవరకద్ర,కౌకుంట్ల భజన బృందం కళాకారులతో రెండు గంటలపాటు హరినామ సంకీర్తనం నిర్వహించారు. అనంతరం అన్నమయ్య కళాక్షేత్రం మహబూబ్ నగర్ కో - ఆర్డినేటర్ రాములు, భజన గురువు శంకరయ్య మాట్లాడుతూ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో నిత్య అఖండ హరినామ సంకీర్తన జరపాలని కోరుతూ మే 7వ తేదీన హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర హైందవ భక్తి కళా సమ్మేళనం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామీజీ పాల్గొంటారని తెలిపారు. సంకీర్తన సాంప్రదాయమే సనాతన ధర్మానికి ఊపిరిగా వేలాదిమంది భజన గురువులు దేవాలయాలలో భజన చేస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారని తెలిపారు. పాశ్చాత్య విష సంస్కృతి ప్రభావం వలన భజనలకు,గురువులకు గుర్తింపు లేకుండా పోతుందన్నారు. ప్రతి దేవాలయం వద్ద భజన చేసి, హైందవ సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హైదరాబాదులో జరగనున్న హైందవ భక్తి కళా సమ్మేళనంలో రాష్ట్ర నలుమూలల నుండి భజన బృందాలు పాల్గొంటున్నాయని, జిల్లా నుండి భజన కళాకారులు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్లు విడుదల చేసిన వారిలో భజన గురువులు, కళాకారులు సంజమ్మ, సీతమ్మ, బుచ్చిబాబు, చంద్రశేఖర్ గౌడ్, ఆంజనేయులు, శేఖర్ శ్రీనివాస్ గౌడ్,ఉట్కూరు రాములు, శ్రీకాంత్, నరసింహులుఊషన్న, తిరుపతిరెడ్డి, రాములు, భగవంతు రెడ్డి, అర్చకులు భూషణయ్య, నాగరాజు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాదాలు స్వీకరించారు.

## లక్షెట్టిపేటలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

- అంబేద్కర్ చౌరస్తాలో ఆగమాగం
- ఆటోలు, ఆర్టీసీ బస్సులు నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలి
- అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు డిమాండ్
- పోలీసులకు వినతిపత్రం అందజేత




లక్షెట్టి పేట్ (పద్మక్రాంతి)

పట్టణంలో నానాటికి పెరిగి పోతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు పోలీసులను కోరారు. సోమవారం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పోలీస్ స్టేషన్లో పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అంబేద్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ మొత్తం ఆగమాగంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దుకాణదారులు దాదాపుగా 30 ఫీట్ల వరకు రోడ్డును ఆక్రమించడం వల్ల ఆర్టీసీ బస్సులు టర్న్ తీసుకోవడానికి ఇబ్బంది అవుతుందన్నారు. ఆదివారం, గురువారం వార సంతలను రోడ్డుపై నిర్వహించడం వల్ల ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే తీవ్రమైన ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని, అందువల్ల రోడ్డుకు దూరంగా వారసంతలను నిర్వహించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రోడ్డపైనే భారీ లారీలను నిలిపి సరుకులు దింపడం లాంటివి చేయడంతో వాహనదారులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. చౌరస్తాలో ఆటోలు అడ్డదిడ్డంగా తిరుగుతున్నాయని, ఆర్టీసీ బస్సులు నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు ఆపడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్సు షెల్టర్లలో ద్విచక్ర వాహనాలు నిలపడంతో ప్రయాణికులు ఎండలో నిల్చోవాల్సి వస్తుందని, నో పార్కింగ్లో నిలిపిన వాహనాలను సీజ్ చేయాలనీ కోరారు. గతంలో మున్సిపల్ అధికారులు మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ కు, ఎస్ ఐ కు లేఖలు రాసిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, మండల ఉపాధ్యక్షులు భైరం లింగన్న, మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఆకెనపల్లి శిల్పతి, అలుగునూరి నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు లింగంపల్లి సుధాకర్, చాతరాజు రాజేష్, దుంపల భాస్కర్, చాతరాజు శివకుమార్, కడమండ్ల సుధాకర్, దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



పద్మక్రాంతి, ఏప్రిల్ 28(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని చీదేడ్ గ్రామానికి చెందిన సంగం మహేష్ కి రూ.45000/- చెక్కు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, టీపీసీసీ సభ్యుడు మర్రి నిరంజన్ రెడ్డి ల సహకారంతో తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కునుసోమవారం అందిచారు,ఈ కార్యక్రమములో యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మోర చరణ్,బస్సు కుమార్ , హరి, ఎమ్మెన్నార్ యువసేన నాయకులు ఓరుగంటి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో సుప్ప నర్సింలు, యాదమ్మ దంపతులు.



షాద్ నగర్, ఏప్రిల్ 28,(పద్మక్రాంతి ప్రతినిధి):

అవధులు లేని ప్రేమానురాగాలతో... మీ వైవాహిక జీవితం ఆనందంగా సాగిపోవాలని కోరుకుంటూ.. మీ దంపతులు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని.. షాద్నగర్ పట్టణానికి చెందిన ఎస్ఎన్ఆర్ మీడియా రిపోర్టర్ సుప్ప నర్సింలు, యాదమ్మ దంపతులకు స్నేహితులు హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

పెళ్లిరోజు సందర్భంగా చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో సుప్ప నర్సింలు, యాదమ్మ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, ప్రమోద్ పంతులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈరోజు పెళ్లి రోజు జరుపుకుంటున్న సుప్ప నర్సింలు, యాదమ్మ దంపతులకు దేవాలయ అభివృద్ధి కమిటీ, భజన భక్త బృందం సభ్యులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు .

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# షాద్ నగర్ లో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

- కెసిఆర్ మహిళలను కించపరుస్తావా..!?
- చెప్పులు, చీపుర్లతో బుద్ధి చెబుతాం అంటూ హెచ్చరిక
- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జె. నాగమణి
- పేద మహిళలల ప్రభుత్వ రథం ఆర్టీసీ బస్సు
- మహిళలను కించపరుస్తూ మాట్లాడడం కెసిఆర్ కు తగదు
- కెసిఆర్ కూతురిలా లిక్కర్ స్కామ్ చేసి కార్లు కొనలేదు
- మాకు ఆర్టీసీ బస్సులే దిక్కు
- కెసిఆర్ వెంటనే క్షమాపణ చెప్పకపోతే తగిన గుణపాఠం చెబుతాం



షాద్ నగర్, ఏప్రిల్ 28 ( పద్మక్రాంతి ప్రతినిధి):

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడారని వెంటనే క్షమాపణ చెప్పకపోతే తగిన గుణపాఠం చెబుతామని కాంగ్రెస్ మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జె నాగమణి డిమాండ్ చేశారు. షాద్ నగర్ కాంగ్రెస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ మహిళలు దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆందోళనను ఉద్దేశించి జె.నాగమణి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉచితంగా మహిళలకు కల్పించిన బస్సు సౌకర్యం పై కేసీఆర్ రాజకీయంగా మాట్లాడుతూ బస్సుల్లో మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకుంటున్నారని మహిళలను అగౌరవపరిచే విధంగా మాట్లాడడం సబబు కాదని పేర్కొన్నారు. మహిళలను ఏ ఉద్దేశంతో అలా మాట్లాడాలని కెసిఆర్ ను మీడియా ముఖంగా నిలదీశారు. కెసిఆర్ కూతురిలా మహిళలు లిక్కర్ స్కామ్ చేయలేదని కోట్ల రూపాయలు కూడా పెట్టలేదని తాము కూడా కోట్ల రూపాయలు సంపాదించి ఉంటే ఆర్టీసీ బస్సుల్లో తిరగకుండా పేద మహిళలు అందరూ కార్లు కొనుక్కునే వారమని ఎద్దేవా చేశారు. నేడు ఆర్టీసీ బస్సులు నిరుపేద మహిళలు ఆధార్ కార్డు సంపాయంతో రాష్ట్ర మొత్తం తమ పనులపై తిరుగుతున్నారని ఎంతోమంది శ్రామిక మహిళలు పొట్టకూటి కోసం నిరంతరం పట్టణాలకు పల్లెలకు తిరుగుతూ జీవనోపాధి పొందుతున్నారని మహిళలకు ఆర్థిక భారం తగ్గించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద మహిళల పాలిట దేవుడైతే కేసీఆర్ మాత్రం రాక్షసుడిగా మారుతున్నారని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో తిరుగుతున్న మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసీఆర్ పేద మహిళలకు ఆర్టీసీ సంస్థలకు ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని లేకపోతే గ్రామాల్లో వచ్చే ఎన్నికల్లో తిరగనివ్వకుండా మహిళలు చెప్పులు చీపురు కట్టలతో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ ఆందోళనలో కుందుర్గు మహిళా అధ్యక్షురాలు వజ్రమ్మ కేశంపేట మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ నందిగామ అధ్యక్షురాలు బాలామణి అదేవిధంగా పట్టణ మహిళా అధ్యక్షురాలు చంద్రకళ, పట్టణ మాజీ కౌన్సిలర్ మెహముదా బేగం, మహిళా నాయకురాలు స్రవంతి శంకరమ్మ పర్వీన్ ఫాతిమా శోభ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ ఆంజనేయ నగర్లో "క్యాండిల్ ర్యాలీ"

- పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాల్సిందే....
- ఉగ్రవాద శాశ్వత నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి
- 7వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి హరినాథ్ రెడ్డి




మేడిపల్లి,పద్మక్రాంతి:

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ఉగ్రదాడి అమరులకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ 7వ డివిజన్ ఇంచార్జ్ పి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదుల ముసుగులో అమాయకమైన భారతీయులపై దాడి చేయడం దురదృష్టకరమని, ముఖ్యంగా హిందువులే లక్ష్యంగా దాడి చేయడం దురదృష్టకరమని,తక్షణమే ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకొని ఉగ్రవాదాన్ని శాశ్వతంగా అంతమందించాలని అన్నారు.

## కిష్టారెడ్డిపేట ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించాలి



పద్మక్రాంతి, ఏప్రిల్ 28, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):

కిష్టారెడ్డిపేట పరిధిలోని సర్వే నంబర్ 164 లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించాలని అమీన్ పూర్ మండలం పటేల్ గూడ గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు ఈర్ల వెంకటేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ.. మాజీ ఎంపీపీ దేవానంద్ అట్టి భూమిని కబ్జా చేసుకుని షట్టర్లు నిర్మించి కిరాయికి ఇస్తున్నాడని, కంటైనర్ వ్యాపారం చేస్తూ అట్టి భూమిని ఆక్రమించుకున్నాడని తెలిపారు. గతంలో మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి ఉన్నామని స్థానిక ఎమ్మార్వో బదిలీ కావడంతో తదుపరి రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో యధావిధిగా ఆక్రమణలు ఉండిపోయాయని ఈ ఫిర్యాదు పై పూర్తి విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నామని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. ఐసిసి జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, డి ఆర్ ఓ పద్మజ రాణిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారత్ ఇంజనీరింగ్ కాలేజ్ నీ సందర్శించిన పూర్వ విద్యార్థులు




పద్మక్రాంతి, ఏప్రిల్ 28(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):

భారత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బి ఐఈటీ–ఐ బి పి), మంగళ్పల్లిలో 2008లో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 17 సంవత్సరాల అనంతరం మళ్లీ తమ కాలేజీని సందర్శించారు. మెకానికల్ డిపార్ట్మెంట్ హెడ్ మరియు అల్యూమినీ కోఆర్డినేటర్ హేమసుందర్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమం జరిగింది. పాత జ్ఞాపకాలను తిరిగి తలచుకుంటూ, విద్యార్థులు తమ విద్యా కాలం అనుభవాలను చర్చించారు. అదే సమయంలో, ప్రస్తుత మొదటి, రెండవ మూడవ మరియు నాలగవ సంవత్సరం మెకానికల్ విద్యార్థులతో కూడా తమ జీవిత అనుభవాలను పంచుకున్నారు. 2008 బ్యాచ్, (బి ఐ ఈ టీ)కాలేజీలో రెండవ మెకానికల్ బ్యాచ్ కాగా, అప్పట్లో ఏర్పాటైన వర్క్షాపులు, ప్రయోగశాలలు మరియు ఇతర పరికరాల గురించి ప్రత్యేక జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మెకానికల్ రంగంలో కెరీర్ ఎలా సాగించాలో, పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ %డ% డి) లో,మెకానికల్ ఇంజినీరింగ్ అనేది మానవ జీవన ప్రస్తుత అభివృద్ధి చెందే అన్ని రంగాలలో , ప్రతి చలన మరియు చలనేతర భాగాల రూపకల్పనలో మెకానికల్ ఇంజినీర్ల పాత్ర కీలకమని వారు సూచించారు. మెకానికల్ ఇంజినీర్ల పాత్ర ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కె. శ్యాంసుందర్, కిరణ్, దయాకర్, విజయేందర్ రెడ్డి , నాగేష్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలమూరు ముద్దుబిడ్డ చిత్రాలు అదుర్స్..

## చిత్రకళ ప్రదర్శనను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి..







దేవరకద్ర, ఏప్రిల్ 28, పద్మ క్రాంతి

పాలమూరు ముద్దుబిడ్డ చిత్రాలు ఎంతో అదుర్స్ గా ఉన్నాయి. ప్రముఖ చిత్రకారుడు పాలమూరు ముద్దుబిడ్డ అయినా దేవరకద్ర గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారము హైదరాబాదులో ఏర్పాటు చేసిన సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కావూరి హిల్స్ చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ను ప్రారంభించి పెయింటింగ్స్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రముఖ చిత్రకారుడు నరేందర్ రెడ్డి రకాలకు సంబంధించిన చిత్రాలు వేయడం తనకు ఎంతో ఆకట్టుగా ఉన్నాయని సీఎం అన్నారు. ఇలాంటి చిత్రకారుడికి ప్రతి ఒక్కరు కూడా ప్రోత్సాహం అందించాలని సీఎం కోరారు. నరేందర్ రెడ్డి ఎంతోమంది రాజకీయ నాయకుల చిత్రాలు అలాగే దేశ నాయకుల చిత్రాలు తాను స్వయంగా పెయింటింగ్ వేసి వారిచేత ఎన్నో అవార్డులు అందుకోవడం జరిగిందని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తో కలిసి ప్రారంభించిన దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, నరసింహారెడ్డి, జవహర్,రాంపండు, జమీల్, మోసిన్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు నియోజకవర్గం లో అవినీతిరహిత పాలన అందించడమే నా లక్ష్యం





- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం
- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 28 (పద్మక్రాంతి):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 900 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ప్రజలకు అందించారని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణం గద్దెరాగడి లోని బీమా గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే వివేక్, టిపిసిసి పరిశీలకులు జంగ రాఘవరెడ్డి, రాం భూపాల్, డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన అందించడమే నా లక్ష్యం అని అన్నారు. సింగరేణి సంస్థలో లక్ష ఉద్యోగులు ఉంటే కెసిఆర్ ప్రభుత్వ హయాంలో 60 వేల ఉద్యోగాలు తీసేసారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి పేదవాడికి అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఏడాదిన్నర కాలంలో 200 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సూచించారు. చెన్నూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. కెసిఆర్ అవినీతి పాలనకు నిదర్శనమే కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ స్కీములు అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 10 లక్షలకు పెంచి పేద ప్రజలకు అండగా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కార్యకర్తలకు వివరించారు. సమావేశంలో రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్, చెన్నూరు నియోజకవర్గ పిసిసి సభ్యులు నూకల రమేష్,నాయకులు అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, యాకూబ్ అలీ,సాజిద్ ఖాన్, నియోజక వర్గం యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి.

**పది అర్జీలు స్వీకరించిన జిల్లా పోలీసు అధికారి డి. జానకి, ఐపీఎస్.**



పద్మక్రాంతి, ఏప్రిల్ 28, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :

మహబూబ్నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను జిల్లా పోలీసు అధికారి డి. జానకి, ఐపీఎస్, స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 10 ఫిర్యాదులను స్వీకరించి వీటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎస్ఐలు, సీఐలతో ఫోన్లో మాట్లాడి తెలిపారు. ఫిర్యాదులు అందించడంలో ప్రజలు భయపడకుండా, స్వచ్ఛంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని కోరారు.

జిల్లా పోలీసు శాఖ శాంతి భద్రతల పరిరక్షణను ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని ప్రజలకు మరింత చేరువవ్వాలని ప్రయత్నిస్తుందన్నారు. ప్రజలకు పోలీసులపై పూర్తి నమ్మకం ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలు, గంజాయి విక్రయం, రవాణా వంటి ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు, జిల్లా పోలీసు కంట్రోల్ రూం నంబర్ 8712659360 కు, 100 నంబర్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## పహాల్గం ఉగ్రదాడి తీవ్ర విచారకరం.

### బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

పద్మక్రాంతి, ఏప్రిల్ 28, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :



జమ్మూకాశ్మీర్ లోని పహాల్గంలో జరిగిన ఉగ్రదాడిని బిజెపి రాష్ట్ర నాయకుడు జనార్దన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈసందర్భంగా ఆయన పద్మక్రాంతితో మాట్లాడుతూ.. విదేశీయులు, పర్యాటకులు మరణించడం దురదృష్టకరమని, భారత ప్రభుత్వం తక్షణమే దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## మృతిచెందిన వెంకటేష్ కుటుంబానికి న్యాయం చేయాలని బంధువుల ఆందోళన

- పలువురి ఆందోళనకారులను అరెస్టు చేసిన పోలీసులు
- భారీగా పోలీస్ బలగాల మోహరింపు





పద్మక్రాంతి, ఏప్రిల్ 28(యాచారం):

మండల పరిధిలోని గన్ గల్ గ్రామంలో ఇరుగుపొరుగు కలహాలతో మృతి చెందిన కానిస్టేబుల్ వెంకటేష్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. ధర్నాకు దిగారు.గ్రామంలో డ్రైనేజీ విషయంలో వెంకటేష్ చాతి భాగంలో ఇరుగుపొరుగు వారు ప్రశాంత్ , పవన్.. ఇటుక పెల్లలతో బలంగా కొట్టగా స్పృహ కోల్పోయాడు. దాంతో వెంకటేష్ ను ఆయన భార్య స్వాతి ఇబ్రహీంపట్నం ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించడంతో మార్గ మధ్యలో మృతి చెందారు. వెంకటేష్ మృతి విషయమై వెంకటేష్ కు న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి బంధువులు నిరసనలో పాల్గొన్నారు. మృతుని కుటుంబానికి న్యాయం చేసే వరకు ఇక్కడి నుంచి కదవలేది లేదని బంధువులు భీష్మించుకుని కూర్చున్నారు. ధర్నా ఆందోళన నేపథ్యంలో సాగర్ రహదారిపై దాదాపు ఎక్కడికక్కడే 2 గంటలపాటు వాహనాలు స్పందించిపోయి ట్రాఫిక్ జామ్ తో సమస్యలు తలెత్తాయి. పోలీసుల ఆందోళన కారులను చెదర గొట్టి అరెస్టు చేశారు.

## ఇసుక అనుమతులను రద్దు చేయాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి.




పద్మక్రాంతి, ఏప్రిల్ 28, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :

మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా పట్టా భూముల పేరుతో పర్మిషన్ తెచ్చుకున్నామని విచ్చలవిడిగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తపల్లిలో బిజెపి నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములలో దుందుభి వాగులో ప్రతిరోజు రాత్రులు పగుల్లు అనే తేడా లేకుండా నిత్యం హిటాచిలతో, టిప్పర్లతో అక్రమ ఇసుకను తరలించి ఈ ప్రాంతాన్ని ఎడారిగా మారుస్తున్నారని జనార్దన్ రెడ్డి అన్నారు. కొత్తపల్లి గ్రామ రైతులు మా పట్టా భూముల నుంచి టిప్పర్లను తీసుకపోవద్దని, మా ప్రభుత్వ భూములలో ఇసుకను తవ్వొద్దని ప్రశ్నిస్తే వారిని ఇసుక మాఫియా గుండాలు తుపాకిలతో కాలుస్తామని బెదిరించడం వారిని వెంబడించడం రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాలన్నీ ఇక్కడ ఉన్నటువంటి పోలీస్ అధికారులకు రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. పోలీస్ రెవెన్యూ అధికారులు రైతుల కోసం పనిచేయడం లేదన్నారు. రైతుల పక్షాన నిలిచి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, కొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య, రైతులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, రాగుల పాండు, నరేష్ ,వేణు, రాములు, విష్ణు, గణేష్, రఘు, రాజు, రాఘవేందర్, శ్రీను, బిజెపి నాయకులు వెంకటయ్య, విష్ణు నాయక్, బుచ్చయ్య, పట్నం జంగయ్య, బీరయ్య తదితరులు ఉన్నారు.

## నేడు బార్ అండ్ రెస్టారెంట్లకు డ్రా పద్ధతి.

- మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేటాయింపులు.
- మెదక్ జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి.

మెదక్ జిల్లా, ఏప్రిల్ 28, (పద్మక్రాంతి ప్రతినిధి):



మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాల్ లో మంగళవారం ఉదయం బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపుల కోసం డ్రా ద్వారా ఎంపిక చేస్తామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ పట్టణంలో గత మూడు సంవత్సరాలుగా మూతబడి ఉన్న బార్ అండ్ రెస్టారెంట్లకు రీ నోటిఫికేసన్ ఇవ్వడం జరిగిందని, తద్వారా బార్ అండ్ రెస్టారెంట్లకు మొత్తం 20 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ డ్రా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధ్యక్షతన లాటరీ ద్వారా కేటాయిస్తామని చెప్పారు. దరఖాస్తుదారులు మెదక్ కలెక్టరేట్ కార్యాలయానికి మంగళవారం ఉదయం 10:30 గంటలకల్లా హాజరు కావాలని కోరారు.

### ప్రైవేట్ పాఠశాలల్లో సెలవుల్లో యదేచ్ఛగా

# కొనసాగుతున్న పాఠశాలలు

### పట్టించుకోని విద్యాశాఖధికారులు



సెలవులు ఉన్నా ప్రవేటు లో కొనసాగుతున్న పాఠశాలలు.

పద్మక్రాంతి, ఏఫ్రిల్ 28 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

రాజేంద్రనగర్ మండల పరిధిలోని మండల విద్యాశాఖ అధికారుల అలసత్వం ఉన్నతాధికారుల పర్యవేక్షణలోకం కారణంగా పలు ప్రైవేట్ పాఠశాలల్లో స్పెషల్ క్లాస్ ల పేరుతో సెలవుల్లో కూడా ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. విద్యాశాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రైవేటు పాఠశాలలు ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. స్పెషల్ క్లాస్ ల పేరుతో వేసవిసెలవుల్లోను కొన్ని పాఠశాలలో కొనసాగిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ఏప్రిల్ 24వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మాదిరిగానే ఏప్రిల్ 25వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు వేసవి సెలవులను ప్రకటించింది. అయితే కొందరు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రత్యేక తరగతుల పేరుతో వేసవి సెలవుల్లోనూ పాఠశాలను కొనసాగిస్తున్నారు. వేసవి సెలవుల్లోనూ రెగ్యులర్ ఫీజులతో పాటు ప్రత్యేక తర్వాత పేరుతో అదనపు వసూళ్లకు పాల్పడుతూ అందిన కాడికి దండుకుంటున్నారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇందులో భాగంగా రాజేంద్ర నగర్ మండలం (సర్కిల్ )లోని కాటేదాన్ లోని ఓ ప్రయివేట్ పాఠశాల దర్జాగా పదవ తరగతి విద్యార్థులకు ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిబంధనలను తుంగలోకి తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అంతే కాకుండా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మరికొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రత్యేకతల పేరుతో పాఠశాలలు కొనసాగిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నావు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు వేసవిలో పాఠశాలలు కొనసాగించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నేడు రాజేంద్ర నగర్ జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంట్

### క్రికెట్ టోర్నమెంట్ 2025 టీ షర్ట్ లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



పద్మక్రాంతి, ఏఫ్రిల్ 28 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన శివరాంపల్లి విజయానంద్ గార్డెన్ లో జర్నలిస్ట్ క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. ఈ క్రికెట్ టోర్నమెంట్ యందు నాలుగు టీంలు తెలపడనున్నాయని, విజేతలుగా నిలిచిన రెండు టీమ్ లకు ఫైనల్ మ్యాచ్ యందు విజేతలుగా నిలిచిన జట్టుకు టోర్నమెంట్ ట్రోఫిలను అందజేయనున్నారు. ఈ క్రికెట్ టోర్నమెంటును పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన నివాసంలో జర్నలిస్ట్ క్రికెట్ టోర్నమెంట్ 2025 టీ షర్ట్ లను జర్నలిస్టులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. జర్నలిస్టులు నిరంతరం పని ఒత్తిడిలో ఉంటారని అన్నారు. వారు ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తూ నూతన ఉత్సాహంతో పని చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఘనంగా "గడ్డం యాదగిరి" పెళ్లిరోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ఫెడరేషన్ సభ్యులు,కాంగ్రెస్ నేతలు





మేడిపల్లి,పద్మక్రాంతి:

బోడుప్పల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు, వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు చింతల నిర్మల రెడ్డి, ఫెడరేషన్ అధ్యక్షుడు అబ్రహం లింకన్, ఫెడరేషన్ కోశాధికారి బజ్జూరి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంచల నర్సింగ్ రావు, ఇతర ఫెడరేషన్ సభ్యులు పాల్గొని యాదగిరి దంపతులను ఘనంగా సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పీఎం బాల పురస్కార్ అవార్డులకు

# దరఖాస్తు చేసుకోవాలి.

### మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ అధికారిని హైమావతి.




మెదక్ జిల్లా, ఏప్రిల్ 28,(పద్మక్రాంతి ప్రతినిధి):

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డ్ లో కోసం అర్హులైన చిన్నారులకు 2025 - 2026 లో భాగంగా అందించనున్న బాలశక్తి పురస్కార్ అవార్డులకు జులై 31 వ తేదీలోగా ఆన్ లైనులో దరఖాస్తు చేసుకోవాలని మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ అధికారిని హైమావతి తెలిపారు. ఈ అవార్డులకు వయస్సు 6 నుంచి 18 ఏళ్ల లోపు బాల బాలికలు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. సృజనాత్మకత, మంచి అభ్యాస వాతావరణం, సాంస్కృతిక కళలు, సాహసం, క్రీడలు, సామజిక సేవ, శాస్త్ర, సాంకేతిక ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాల బాలికలు https://awards.gov.in ఈ వెబ్ సైట్ కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ కేసుల్లో త్వరితన్యాయంపై

# చర్యలు తీసుకోవాలి.

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.

### అధిక శిక్షలు పడేలా చట్టబద్ధమైన చర్యలు చేపట్టాం.

### రాచకొండ సిపి సుధీర్ బాబు.







ఏప్రిల్ 28, (పద్మక్రాంతి ప్రతినిధి):

రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల,షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ నేరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాలపై దాడులు, వివక్షలకు సంబంధించిన కేసుల పరిణామాలపై చర్చ జరిగింది. ఈసందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ కేసులను వేగంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం పెండింగ్లో ఉన్న కేసులను పరిశీలించి, వీలైనంత త్వరగా విచారణ పూర్తిచేసి న్యాయం అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం (అట్రాసిటీస్ యాక్ట్) కింద నమోదైన ప్రతి కేసు పట్ల కూడా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ.. తమ కమిషనరేట్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ కేసుల్లో విచారణను వేగవంతం చేయడం ద్వారా అధిక శిక్షలు పడేలా చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. న్యాయ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, బాధితులకు న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి ఎల్బినగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, యాదాద్రి అక్షాన్స్ యాదవ్ ఐపీఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అన్ని జోన్ల లాండ్ ఆర్డర్ ఏసీపీలు, తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

### తెలంగాణ ప్రభుత్వం భూ భారతి కొత్త ఆర్ ఓ.ఆర్ చట్టం

# అవగాహన సదస్సు

### అవగాహన సదస్సు లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**పద్మక్రాంతి, ఏఫ్రిల్ 28 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

శంషాబాద్ మండలంలోని కావేలిగూడ గ్రామం ఎంఎం గార్డెన్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ భూ భారతి ఆర్ వో ఆర్ కొత్త చట్టం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... భూభారతి చట్టంపై రైతులకు మేలు జరుగుతుందని, పెండింగ్ లో ఉన్న సాదా భాయ్ నామ వివిధ అన్ని రకాల పనులు సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయన్నారు. భూ భారతి చట్టం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ ఓ ఆర్ చట్టం ప్రజలకు మేలు జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ దత్తు, గ్రామాల ప్రజలు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### బండ్లగూడ జాగర్ కార్పొరేషన్ పరిధిలో

### హైదర్ షాకోట్ విలేజ్, శాంతినగర్ లో

# రెచ్చిపోయిన దొంగలు

**ఒకేసారి నాలుగు ఇళ్లల్లో చోరీలు**

**పద్మక్రాంతి, ఏఫ్రిల్ 28 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్, శాంతినగర్ లో ఇంటి తాళాలు పగులగొట్టి వరుసగా నాలుగిండ్లలో బంగారు, వెండి ఆభరణాలు దొంగలు అపహరించుకెళ్లారు. ఈ సంఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. పట్నం రమేష్ ఇంట్లోకి దొంగలు చొరబడి తులం బంగారం ఆభరణాలు చోరి చేశారు.

అదేవిధంగా చంద్రారెడ్డి ఇంట్లోకి చొరబడిన దుండగులు 2 బంగారు ఉంగరాలు, 2 చెవిదిద్దులు, వెండి ఆభరణాలను దొంగిలించారు.

అదేవిధంగా వివాహ శుభకార్యానికి వెళ్లిన బిక్కు రాజేష్ ఇంటి తాళాలు పగలగొట్టి ఇల్లుగుల్ల చేశారు. రాజేష్ ఇంట్లోని 9.5 తులాల నెక్లెస్, మంగళ సూత్రాలు దొంగలు చోరీ చేశారు. ఏ విధంగా కోమలి అనే మహిళ ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చొరబడిన దొంగలు బంగారు ఆభరణాలతో ఉడాయించారు. దీంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేయగా క్రైమ్ పోలీసులు హుటాహుటిన ఫింగర్ ప్రింట్స్ క్లూస్ టీం తో ఘటన స్థలాలకి చేరుకొని వివరాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ కేసు పూర్తి వివరాలను సేకరించేందుకు సంప్రదించగా క్రైమ్ పోలీస్ అధికారులు అందుబాటులోకి రాలేదు.

### శామీర్ పేట పోలీస్ స్టేషన్‌పై

# ఎసిబి దాడి

**మేడ్చల్,ఏప్రిల్28(పద్మక్రాంతి):**

మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పై ఎసిబి దాడులు చేసింది. హైదరాబాద్ నగర శివారు ఉప్పల్ ప్రాంతంలోని ఫ్రీడం ఆయిల్ కంపెనీ గోదాం నుంచి నూనె చోరికి గురైంది. చోరికి గురైన ఆయిల్ తనిఖీల్లో బాగంగా షామీర్ పేట పోలీసులు పట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే పట్టుబడిన ఆయిల్ ను రికవరీ చేసి ఇవ్వడానికి ఆయిల్ పట్టుకున్న పోలీసు డబ్బులు డిమాండ్ చేయగా మొదటి విడతగా కొన్ని డబ్బులు ఇచ్చి మిగతా డబ్బులు ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన వారిలో ఎస్పై పరశు రాములు ఉండగా మరికొందరు పోలీసు అధికారులు కూడా ఉన్నట్లు-తెలుస్తోంది. ఇంకా పోలీస్టేషన్ లో దర్యాప్తు కొనసాగుతోంది. ఫ్రీడమ్ ఆయిల్ యజమాని నుండి 2లక్షలు రూపాయలు డిమాండ్ చేయగా యజమాని 22 వేలు రూపాయలు పోలీసులకు ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టు-కున్నారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

**నల్లగొండ,ఏప్రిల్28(పద్మక్రాంతి):**

జిల్లాలోని యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ప్లాంట్‌లోని మొదటి యూనిట్‌లో ఈ ప్రమాదం జరిగింది. బాయిలర్ నుండి ఆయిల్ కారుతుండగా, దాని కింద వెల్డింగ్ పనులు జరుగుతుండటంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో యూనిట్ ట్రయల్ రన్ కోసం సిద్ధమవుతోంది. అదృష్టవశాత్తు, ప్రాణ నష్టం జరగలేదు, కానీ ఆస్తి నష్టం సంభవించి ఉండవచ్చని భావిస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ట్రయల్ రన్‌లో ఉండగానే ఇలాంటి ఘటన జరగడం ఆందోళన కలిగిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## టెన్త్ మెమోల్లో మార్కులతో పాటు గ్రేడింగ్

**హైదరాబాద్,ఏప్రిల్28(పద్మక్రాంతి):**

పదో తరగతి మార్కుల మెమోలను ఎలా ముద్రించాలన్న అంశానికి సర్కారు ఎట్టకేలకు తెరదించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని నిర్ణయించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తాజాగా ఉత్తర్వులు విడుదలచేశారు. పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని తీసేశారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇంటర్నల్స్‌ను రద్దుచేయాలని తీసుకున్న నిర్ణయం ఆలస్యం కావడంతో ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్ ఉంటాయని ప్రకటించారు. మెమోలపై మార్కులు ఎలా ముద్రించాలన్న అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ పలు సిఫారసులు చేసింది. దీంతో ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానున్నాయి.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ భారతి చట్టం.





## - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.

**రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 28, (పద్మక్రాంతి ప్రతినిధి):**

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేందుకే భూ భారతి చట్టం 2025 ఎంతగానో దోహద పడుతుందని జిల్లా
కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.
సోమవారం కందుకూర్ లోని టంకరీ రాంరెడ్డి ఫంక్షన్ హాలులో, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ లోని తార కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా ఆ వివరాలను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి రైతులకు ప్రజలకు వివరంగా చదివి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయం లో ఉన్న అభద్రత భావాన్ని తొలగించి, జవాబుదారు తనాన్ని పెంచేందుకు ప్రభుత్వం భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగాహోగ్రామీణ ప్రజల,హోరైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజల వద్దకు అధికారులే వచ్చి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదన్నారు. భూ భారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కో ఆపరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దార్, అధికారులు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# త్వరలోనే ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ

**పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఎం. జ్ఞాన ప్రకాష్**







**పద్మక్రాంతి, ఏఫ్రిల్ 28 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

హైదరాబాదు రాజేంద్రనగర్ పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం (పివిఎన్ఆర్ టీవియు) పశువిద్య కళాశాలలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమానికి విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని, త్వరలోనే ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ నోటిఫికేషన్లను భర్తీ చేసే చర్యలు చేపడతామని పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఎం. జ్ఞాన ప్రకాష్ ప్రకటించారు. సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహానాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గురు మహనీయులు ఏప్రిల్ నెలలో జన్మించినందున, వారి సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఎం. జ్ఞానప్రకాశ్ హాజరై ప్రసంగించారు. ఈ మహానాయకుల జీవితాల నుండి పాఠాలు తీసుకుని నేటి యువతకు నైతిక మార్గదర్శకత్వం అందించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసిం మరియు ట్రైకార్ ఛైర్మన్ టి. బెల్లయ్య నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఖాసిం మాట్లాడుతూ పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ లు మూడు తరాల కాలంలో చేసిన మహత్తర సేవలను క్లుప్తంగా వివరించారు. సమాజాన్ని చైతన్యపరచడంలో, విద్య ద్వారా సమానత్వాన్ని సాధించడంలో వారి పాత్ర చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. వారి మార్గంలోనే యూనివర్సిటీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు నడిచి సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం టి. బెల్లయ్య నాయక్ ప్రసంగిస్తూ...... ఈ మహానాయకులు చూపిన మార్గం కేవలం గతానికి పరిమితం కాదని, నేటి రాజ్యాంగ ఆత్మలోనూ వారు జీవించుతూనే ఉన్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు, విద్యార్థుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం తరఫున నిరంతర ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎన్. రాజన్న, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ జె. నరసింహ, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాన్-టీచింగ్ సిబ్బంది, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా నూతన సంకల్పం తీసుకున్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ప్లాప్

### ఎక్కడా కానరాని మహిళలు

### కెసిఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం

### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,ఏప్రిల్28(పద్మక్రాంతి):**

బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ప్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు- ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ బిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్‌ను విమర్శించారు. గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కేసిఆర్ కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కేసిఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించిందని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.

## పద్మ భూషణ్ అందుకున్న బాలకృష్ణ

**రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ**

**న్యూఢిల్లీ,ఏప్రిల్28(పద్మక్రాంతి):**



ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి.

తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-కై-క అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

## రావిపూడి-చిరు సినిమాపై

# భారీ అంచనాలు

### చిరుకు జోడీగా నయనతార అంటూ వార్తలు



మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావుపూడి కాంబినేషన్ ఓ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చిరు సరసన మరోసారి నయనతార నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. నయనతార తోపాటు ఇందులో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా కీలక పాత్రలో నటిస్తారని సినీ వర్గాల టాక్. ఇప్పటికే నయనతార..చిరుకు జోడీగా సైరా సినిమా చేసిన విషయం తెలిసిందే. అయితే, అందులో సాంగ్స్ కు గానీ, రొమాన్స్ కు గానీ పెద్దగా స్కోప్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహపడ్డారు. ఇక, గాడ్ ఫాదర్ లో చెల్లిగా నటించినా.. ఇద్దరి మధ్య డైలాగ్స్ లేవు. ఈ క్రమంలో అనిల్ తెరకెక్కించబోయే సినిమాలో చిరు, నయన్ కలిసి నటిస్తే.. ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఈ సినిమా కామెడీ, మాస్ ఎంటర్ టైనర్ గా రూపొందనుంది. ఇందులో అనిల్.. వింటేజ్ మెగాస్టార్ ను చూపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిరు-నయన్ మధ్య రోమాన్స్, సాంగ్స్ చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశం



ఉంది. కాగా, ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నారు. టాలీవుడ్ లో వరుస విజయాలు అందుకున్న దర్శకులో అనిల్ రావిపూడి ఒకరు. రీసెంట్ గా 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. . ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి కోసం ఓ స్క్రిప్ట్ రెడీ చేస్తున్నారు. ఇప్పటికే వీరి మధ్య కథా చర్చలు కూడా పూర్తయ్యాయి. వైజాగ్ లో అనిల్ రావిపూడి తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా కథ గురించి మాట్లాడుకుంటే.. ఇది పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని, ఈ మూవీ షూటింగ్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అని, ఇంతకు ముందు చిరంజీవి పలు ఇంటర్వ్యూలలో ఇప్పటికే చెప్పేశారు. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి సిస్టర్ రోల్ ఉందని..ఈ పాత్రలో సీనియర్ హీరోయిన్ జ్యోతిక నటించబోతుందని టాక్ నడుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో తెలియదు, కానీ ఈ న్యూస్ వైరల్ అవుతుంది. ఇంతకు ముందు చిరు ఇంకా జ్యోతిక 'ఠాగూర్' మూవీలో జంటగా నటించారు. అప్పట్లో ఈ జోడికి మంచి మార్కులు కూడా పడ్డాయి. ఇక ప్రజంట్ జ్యోతిక కూడా ఫుల్ ఫామ్‌లో ఉంది.. వరుస సినిమాలు అలాగే పలు హిందీ సిరీస్‌లో కూడా నటిస్తోంది.



## బెల్లంకొండ మూవీ

# కిష్కింధపురి

బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. ప్రజంట్ వరుస సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రాల్లో 'భైరవం' ఇంకా 'టైసన్ నాయుడు' చిత్రాల షూటింగ్ దాదాపు ఫినిషింగ్‌కి రాగా. ఇక ఈ సినిమాలు కాకుండా సాయి శ్రీనివాస్ కెరీర్ తన 11వ సినిమా కూడా రాబోతుంది. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంతో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక గ్రిప్పింగ్ హర్రర్-మిస్టరీ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా గురించి..తాజాగా మేకర్స్ ఇప్పుడు అఫీషియల్‌గా సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ కి 'కిష్కింధపురి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయగా, ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఎక్సయిటింగ్ ఎక్స్ ప్రెషన్స్‌తో కనిపిస్తున్నారు. చేతుల్లో జ్వాలలు పట్టుకుని, బెల్లంకొండ శ్రీనివాస్ , అనుపమ ఇద్దరు అడవిలో ఏదో వెతుకుతున్నట్లు కనిపించారు. బ్యాక్ డ్రాప్‌లో ఒక బంగ్లా కనిపింయడం థ్రిల్లింగ్ వైబ్‌ని తిసుకొచ్చింది. మొత్తానికి టైటిల్, పోస్టర్ రెండూ మూవీ పై అంచనాలు పెంచగా, ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఏప్రిల్ 29న సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు.

# పెళ్లెప్పుడు...త్వరలోనే చేసుకుంటా

### నటుడు విశ్వక్‌సేన్ మనసులో మాట



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. మంచి టాలెంట్ ఉన్న విశ్వక్ సేన్ ఎందుకో సూపర్ హిట్స్ అందుకోలేకపోతున్నాడు. చివరిగా 'లైలా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పొందింది. ఈ సినిమా కోసం విశ్వక్ సేన్ చాలా కష్టపడ్డాడు. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేశాడు. అయిన ఫలితం మారలేదు. ఈ సారి మాత్రం గట్టి హిట్ కొట్టాలనే కసి మీద ఉన్నాడు. లైలా సినిమా ఫెయిల్యూర్ తర్వాత విశ్వక్ సేన్ పెద్దగా కనిపించింది లేదు. తాజాగా నేచురల్ స్టార్ నాని నటించిన 'హిట్ 3' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హాజరై అదిరిపోయే స్పీచ్ ఇచ్చాడు. హిట్ ఫ్రాంచైజీ ఫస్ట్ పార్ట్‌లో విశ్వక్ సేన్ నటించిన నేపథ్యంలో హిట్ 3 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఆహ్వానించారు. ఆయన్ను సుమ సరదాగా ఇంటరాగేషన్ చేశారు. ఆఫీసర్‌నే ఇంటరాగేషన్ చేస్తారా? అంటూ సుమను ప్రశ్నించాడు విశ్వక్.. ఇప్పుడు ఆఫీసర్ అర్జున్ సర్కార్ కదా.. అని సుమ అనడంతో దీనికి 'మా తెలంగాణ బ్రాంచ్‌లో నేనే కదా ఆఫీసర్‌ను' అని విశ్వక్ సరదాగా కామెంట్ చేశారు. 'అర్జున్ సర్కార్, విక్రమ్‌లో లేని క్వాలిటీ ఏంటి అని మీరు అనుకుంటున్నారు.' అన్న ప్రశ్నకు విశ్వక్.. 'ఫిట్టింగ్ ఇది. ఇద్దరిలో ఉండే ప్రశాంతత. కామ్ నెస్ అంటూ సమాధానం ఇచ్చారు. ఈ మధ్యే నా వయస్సు 30కి చేరుకుందని , ఇప్పుడు కాస్త స్పీడ్ తగ్గించి కూల్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాను. ఊరికే అటు ఇటు పరిగెడుతూ ఉన్నా.. ఇప్పటి నుంచి అది తగ్గిపోతుందని అని చెప్పారు. నాని, అడివి శేష్ నుంచి కూల్ గా ఉండటం నేర్చుకుంటున్నాను అని చెప్పారు. ఇక మీరు పెళ్ళెప్పుడు చేసుకోవాలనుకుంటున్నారు?' అని సుమ అడగ్గా.. మా అమ్మకు సంబంధాలు చూడమని మొన్ననే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాను. సో.. ఎప్పుడు దొరికితే అప్పుడు చేసుకుంటాను అని విశ్వక్ చెప్పడంతో త్వరలో మనోడు కూడా పప్పు అన్నం పెట్టించబోతున్నాడని ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.

# సమంత శుభం ట్రైలర్ విడుదల

హీరోయిన్ సమంత నిర్మిస్తున్న తొలి మూవీ 'శుభం'. అంత కొత్తవారితో తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఇందులో మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు సమంత. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇందులో సామ్ కూడా కీ రోల్ లో నటించారు. కామెడీ, హర్రర్ నేపథ్యంలో రూపొందించిన ఈ సినిమా మే 9న విడుదల కానుంది.



# అమెరికాలో కన్నప్ప ప్రచారం

మంచు విష్ణు కీలక పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈక్రమంలో మంచు విష్ణు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాలకు అమెరికాలో మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో అక్కడి మార్కెట్‌పైనా దృష్టిపెట్టారు. ఇందులోభాగంగానే 'కన్నప్ప' మూవీకి సంబంధించి పలు ఈవెంట్‌లను ప్లాన్ చేశారు. మే 8వ తేదీ నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే రోడ్‌షోలను కూడా నిర్వహిస్తున్నారు. న్యూజెర్సీ ఇందుకు వేదిక కానుంది. డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేయనున్నారు. 'కన్నప్ప' ప్రచారం విషయంలో మంచు విష్ణు మంచి ప్లానింగ్‌తో ముందుకువెళ్తున్నారు. మే నెల మొదటి 15 రోజుల్లో అమెరికాలో ప్రచారం పూర్తి చేసి, తిరిగి వచ్చిన తర్వాత భారత్‌లో అందుకు సంబంధించిన ఈవెంట్‌లను నిర్వహించనున్నారు. జూన్ 27న విడుదల నేపథ్యంలో నెల రోజుల పాటు వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అమెరికా పర్యటన పూర్తయిన తర్వాత దీనికి సంబంధించిన షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ ప్రచారంలో సినిమాలో కీలకపాత్రలు పోషించిన నటీనటులు కూడా పాల్గొననున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి విష్ణునే కథ, స్క్రీన్‌ప్లే అందించారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.



**మే 8వ తేదీ నుంచి వరుస ప్రచార కార్యక్రమాలు**

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.